క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

నల్లకుంట: తాళ్లపాక అన్నమాచార్యుల జయంతిని పురస్కరించుకొని శ్రీ సాయి శృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో 'నవరత్న మాల' పేరిట సామూహిక సంకీర్తనార్చన నిర్వహించనున్నట్టు అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మే 5న నల్లకుంట శంకరమఠం ప్రాంగణంలో, 6న ఎదులాబాద్‌లోని గోదాసమేత మన్నార్ రంగనాయక స్వామి ఆలయంలో, 7న పాలెం క్షేత్రం కూర్మగిరి సుందర లక్ష్మీనృసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో సంకీర్తనల గానం ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న వారికి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. వయో పరిమితి లేదని, అన్ని వయసుల వారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సంకీర్తనార్చనలో పాల్గొనే వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేస్తామన్నారు. వివరాలకు 83749 27736లో సంప్రదించవచ్చు.

2న గ్రూప్‌-1 అభ్యర్థులకు అవగాహన సదస్సు

చిక్కడపల్లి: తెలంగాణలో త్వరలో నిర్వహించనున్న గ్రూప్‌-1 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం కృష్ణప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ అకడామీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు అకాడమీ చైర్మన్ కృష్ణప్రదీప్ తెలిపారు. అశోక్‌నగర్‌లోని అకాడమీలో ఉదయం 10 గంటల నుంచి అవగాహన సదస్సు ఉంటుందన్నారు. సీనియర్ అధ్యాపకులచే గ్రూప్‌-2 సిలబస్, ప్రిపరేషన్ స్ట్రాటజీ, నోట్స్ మేకింగ్, సమయపాలన తదితర అశాంలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు ఆయన వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్స్: 91332 37733, 040 3505 2121కి సంప్రదించాలని కోరారు.

ఘనంగా శ్రీసరస్వతి విద్యా పీఠం ఆవిర్భావ దినోత్సవం



కాచిగూడ: నింబోలిఅడ్డాలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో గురువారం శ్రీ సరస్వతి విద్యాపీఠం అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీమాతకు ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాల్సిన అవసరం స్కూల్లో ఉపాధ్యాయులతో పాటు పిల్లల తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని స్కూల్ హెచ్ఎం వాణి అన్నారు. శ్రీ రామనవమి సందర్భంగా చిన్నారులు సీతారాముల వేషధారణలో అలరించారు. ఉపాధ్యాయురాళ్లు వనజ, సావిత్రీ, మీనా, యమున తదితరులు పాల్గొన్నారు.

సినీ హీరో నాని, కీర్తిసురేష్ సందడి

చిక్కడపల్లి: శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందించిన దసరా చిత్రం గురువారం విడుదలైన సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సుదర్శన్ థియేటర్ వద్ద హీరో, హీరోయిన్ నాని, కీర్తి సురేష్ సందడి చేశారు. ప్రేక్షకులతో కలసి సినిమాను తిలకించారు. థియేటర్‌లో తన నటన, పాటలకు ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూసి వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. నాని, కీర్తిసురేష్‌లను చూసేందుకు అభిమానులు అధిక సంఖ్యలో రావడంతో థియేటర్ వద్ద సందడి నెలకొంది. థియేటర్ ఆవరణలో నాని భారీ కటవుట్‌ను అభిమానులు ఏర్పాటు చేశారు. హీరో, హీరోయిన్‌లకు థియేటర్‌ల మేనేజర్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కుమార్ ఘనంగా స్వాగతం పలికారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

కాచిగూడ: మద్యానికి బానిసైన ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు, హెడ్ కానిస్టేబుల్ చిమ్నానాయక్ సమాచారం మేరకు... ప్రకాశం జిల్లా మొల్లమూడు మండలం పూరిమెట్ల గ్రామానికి చెందిన ప్రభుదాసు కుమారుడు మల్లవరపు వెంకట్‌రావు(25) తాపీమేస్త్రీగా పనిచేస్తుంటాడు. గురువారం ఉందానగర్‌-తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దాతకు సన్మానం

సనత్‌నగర్: శ్రీనివాస సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో బీకేగూడ పార్కు వద్ద కొనసాగుతున్న మధ్యాహ్న మిత భోజన కార్యక్రమంలో భాగంగా ఏడు రోజుల పాటు దాతగా ముందుకువచ్చిన జెక్‌కాలనీ చెందిన భరత్‌కుమార్‌ను గురువారం సన్మానించారు. మిత భోజన కార్యక్రమానికి అయ్యే ఖర్చు రూ.31,500ను భరత్‌కుమార్ సేవా సమితి ట్రస్టీ పార్థసారథికి అందజేయగా ఈ సందర్భంగా ఆయనను సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రామమూర్తి, అరవింద్‌గౌడ్, రాజేందర్, సుజాతమ్మ, రజనీరెడ్డి పాల్గొన్నారు.



రాంనగర్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ, ఆలయ కమిటీ చైర్మన్ రవియాదవ్ తదితరులు



బర్కత్‌పురా తుల్జాభవన్‌లోని రామమందిరంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఈజీ



దోమలగూడలో బాల త్రిపురసుందరి దేవీ ఆలయంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, కార్పొరేటర్ రచనశ్రీ

నేత్రపర్వం.. రాములోరి కల్యాణం

శ్రీరామనవమి పర్వదినాన్ని ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో గురువారం ఘనంగా భక్తులు నిర్వహించుకున్నారు. దేవాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రధాన కేంద్రాల్లో సీతారాముల వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాములవారి కల్యాణాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల్లోని భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరైన స్వామివార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు.

– ముషీరాబాద్, అంబర్‌పేట



విద్యానగర్‌లో కల్యాణోత్సవం...



6నెంబర్ చౌరస్తాలో అమ్మవారి తాళిబొట్టు చూపిస్తున్న పురోహితుడు



వివేక్‌నగర్ లలిత పరమేశ్వరి ఆలయంలో...



దాయర మార్కెట్‌లో వివాహ వేదికపై కొలువుదీరిన సీతారాములు



అడిక్‌మెట్ ఆంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్



బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



రాంనగర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...



దాయర మార్కెట్‌లో కార్పొరేటర్ రవిచారి...



అడిక్‌మెట్ ఆంజనేయ స్వామి ఆలయంలో...



బర్కత్‌పురాలో గౌతంరావు, కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్



లింగంపల్లిలో మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య...



నల్లకుంట శంకరమఠంలో...



బాబా ఆలయంలో...



బ్రహ్మంగారి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



దోమలగూడలో శ్రీ హనుమాన్ దేవాలయంలో...



బాకారంలో అభిషేక్‌రెడ్డి తదితరులు



దోమలగూడలో బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్ రచనశ్రీ

అంబర్‌పేటలో నేత్రపర్వంగా శోభాయాత్ర

హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

అంబర్‌పేట: శ్రీరామనవమి శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. శ్రీరామనవమి సందర్భంగా బీజేపీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ బి.వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శోభాయాత్రకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్ నుంచి 6 నెంబర్ చౌరస్తా, నల్లకుంట, బర్కత్‌పురా, కాచిగూడల మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున యువకులు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు పద్మ వెంకట్‌రెడ్డి, కన్నె ఉమారమేష్ యాదవ్, అమృత, పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.



అంబర్‌పేటలో శోభాయాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు



6నెంబర్ చౌరస్తాలో శోభాయాత్ర

వ్యక్తి అదృశ్యం



అదృశ్యమైన బాలకృష్ణ

అంబర్‌పేట: ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన గురువారం అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మల్లేష్ సమాచారం మేరకు... న్యూప్రేమ్‌నగర్‌లో నివసించే బాలకృష్ణ(53) ఆటోడ్రైవర్. ఇతను ఉదయం ఇంట్లోంచి వెళ్లేటప్పుడు ఆర్థిక కష్టాలు చెప్పుకుంటూ బయటకు వెళ్లాడు. కుటుంబ సభ్యులు మధ్యాహ్నం ఇతనికి ఫోన్ చేయకగా స్పందన లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాటర్ కూలర్ వితరణ

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంతంలోని గణపతి దేవాలయానికి ఎస్డీరోడ్ కెనరా బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్ గురువారం ఆలయ ఈవో వినోద్‌కు వాటర్ కూలర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులకు స్వచ్ఛమైన చల్లటి తాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో సీఎస్ఆర్ ద్వారా వాటర్ కూలర్‌ను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ సత్యరమేష్, బ్రాంచ్ మేనేజర్ శ్రవంతి పాల్గొన్నారు.

అన్నదానం.. పుణ్యకార్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా గురువారం బాగ్‌లింగంపల్లిలోని శ్రీ సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలు, భక్తులకు అన్నదానం చేయడం పుణ్యకార్యమన్నారు. బీఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహా, రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, సాయిబాబా ఆలయ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజుగౌడ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

గుడుంబా తయారీ ముడిసరుకు స్వాధీనం

- సినీ ఫక్కీలో కారును ఛేదించిన పోలీసులు
- పరారీలో నిందితులు

అంబర్‌పేట: గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తయారీ అవసరమైన ముడిసరుకులను తరలిస్తున్న కారును పోలీసులు సినీపక్కీలో పట్టుకున్నారు. ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... చాదర్‌ఘాట్ నుంచి గోల్నాక వైపు (టీఎస్16ఈఈ3999) నెంబర్ గల కారు వస్తుంది. వెనున నగరానికి చెందిన ఓ ఇన్‌స్పెక్టర్ విధులు ముగించుకుని పోలీసు వాహనంలో వెళ్తున్నారు. పోలీసు వాహనాన్ని గమనించిన దుండగులు కారు వేగం పెంచి గోల్నాక చౌరస్తా నుంచి జిందాతిలిస్మాత్ రోడ్డు నుంచి తిరిగి 6నెంబర్ చౌరస్తా వరకు చేరుకున్నారు. ఇదే సమయంలో వీరి వెనుక వచ్చిన పోలీసు వాహనంలో ఉన్న ఇన్‌స్పెక్టర్ కారు వేగంగా తిరిగి 6నెంబర్ చౌరస్తాకు చేరుకోవడం పట్ల అనుమానించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. రాత్రి విధుల్లో ఉన్న అంబర్‌పేట పోలీసులు కారును పట్టుకునే ప్రయత్నం చేయగా అందులో ఉన్న ముగ్గురు కారును అక్కడే వదిలి పారిపోయారు. కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు పరిశీలించగా అందులో 4 క్వింటాళ్ల గుడుంబా తయారీకి ఉపయోగపడే పటిక బెల్లం లభించింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీహార్ బీజేపీ ఎంపీ పై చర్యలు తీసుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ: కాంగ్రెస్ అధినేతలు సోనియా, రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసి బిహార్ బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వల్‌పై ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చరణ్ కౌశిక్ ఆధ్వర్యంలో కాలేరు జై.నవీన్, మదర్‌వలీ ఓయూ సీఐ రమేషనాయక్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. విదేశీ మహిళ సోనియాగాంధీకి జన్మించిన రాహుల్‌గాంధీ ఎప్పుడు దేశభక్తుడు కాలేడని అవమానపరిచేల వ్యాఖ్యానించడం దారుణమన్నారు. బాధ్యత గల ఎంపీ హోదాలో ఉండి ఇలాంటి దుర్మార్గమైన అనుచిత వ్యాఖ్యలు చేసిన సంజయ్ జైస్వల్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిఠాయి దుకాణంలో చోరీ

- మరో షాపులో చోరీకి విఫలయత్నం
- షట్టర్లు లిఫ్ట్ చేసి దొంగతనానికి యత్నించిన దుండగులు
- సీసీ కెమెరాల ఫుటేజీల్లో నిందితుల ఆనవాలు!

చిక్కడపల్లి: చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు స్వీటు షాపుల్లో షెట్టర్లను లిఫ్ట్ చేసి దొంగతనాలకు పాల్పడ్డారు. షాప్‌లో కొంత నగదు ఎత్తుకుపోగా మరో షాప్‌లో బయట అలికిడి వినిపించడంతో ఏమీ తీసుకోకుండా పరారైనట్లు తెలుసోంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిక్కడపల్లి మెయిన్ రోడ్‌లో గత ఏడాది రాజీవ్‌రెడ్డి స్వీట్‌షాప్‌ను ఓపెన్ చేశారు. బుధవారం రాత్రి యాజమాని లక్ష్మీనారాయణరెడ్డి షాప్‌ను మూసి వెళ్లిపోయారు. చిక్కడపల్లి సుధా హోటల్ పక్కనున్న బందరు మిఠాయి భండార్‌ను యజమాని ప్రసాద్ మూసేసి వెళ్లిపోతూ సీసీ కెమెరాలు షార్ట్ కాకుండా ఆఫ్ చేసి వెళ్లి పోయారు. గురువారం తెల్లవారుఝామున నాలున్నర గంటల సమయంలో ముగ్గురు సభ్యుల ముఠా ఈ రెండు షాపుల షెట్టర్లను లిఫ్ట్ చేశారు. రాజీవ్‌రెడ్డి షాప్‌లో నుంచి ఆరున్నర వేల రూపాయల నగదు ఎత్తుకు పోయారు. ఈ షాప్‌లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా పాత నిందితులు ముగ్గురు ఇందులో పాల్గొన్నట్లుగా పోలీసులు అంచనా వేస్తున్నారు. చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ఇన్‌స్పెక్టర్ సంజయ్‌కుమార్, డీఐ పి.నరేష్ మాట్లాడుతూ... త్వరలోనే దుండగులను పట్టుకుంటావని తెలిపారు.



రాజీవ్ రెడ్డి స్వీట్ షాప్ వద్ద క్లూస్‌టీమ్, పోలీసులు



షెట్టర్ లిఫ్ట్ చేసిన బందరు స్వీట్‌షాప్